వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

కోహెడ, మార్చి 7: మండలంలోని చెంచల్ చెర్వుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇట్టబోయిన మల్లేశం తన కుమారుడు శ్రీనివాస్ పెండ్లి జరిపించారు. శుక్రవారం గ్రామంలో జరిగిన రిసెప్షన్‌కు మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హాజరై నూతన వధూవరులు శ్రీనివాస్, శివాణిలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆవుల మహేందర్, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, నాయకులు కుమారస్వామి, భీంరెడ్డి రాజిరెడ్డి, వొజ్జపల్లి శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పర్వాతాలు యాదవ్

చేర్యాల, మార్చి 7: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వాతాలు యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మండలంలోని నాగపురి, పోతిరెడ్డిపల్లిలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కేసీఆర్ పాలనలో గ్రామాల దశ దిశ మార్చేవిధంగా పల్లెప్రగతి పనులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కేసీఆర్ అడుగు జాడల్లోనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కొమురవెల్లి, మార్చి 7: మండలంలోని మర్రిముచ్చాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చొరవతో మంజూరైన రూ.7లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మాజీ సర్పంచ్ బొడిగం పద్మాకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కిషన్, రాణి, నర్సింగరావు, నర్సింహారెడ్డి, బాలకిషన్, బాలనర్సయ్య, మల్లారెడ్డి, బొడిగం వంశీ పాల్గొన్నారు.

మర్రిముచ్చాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అక్బర్‌పేట-భూంపల్లిలో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 7: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు దోహదం చేస్తాయని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చిన ఆటోడ్రైవర్లను అభినందించారు. ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక, మార్చి7: టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం దుబ్బాకలో భవిత కేంద్రం, ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. టెన్త్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల ప్రగతి నివేదికలను ఆయన పరిశీలించారు. వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభుదాస్ పాల్గొన్నారు.

లక్ష్యంతో చదువుకోవాలి

హుస్నాబాద్‌రూరల్, మార్చి 7: లక్ష్యంతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పోతారం(ఎస్)లోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో బాలిక, మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, ఈవ్‌టీజింగ్, నూతన చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సోషల్‌మీడియాకు దూరంగా ఉండి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీణచందన, అధ్యాపకులు, షీటీమ్ సభ్యులు సదయ్య, ప్రశాంతి, కృష్ణ పాల్గొన్నారు.

మంచి వాతావరణం అందిద్దాం

వర్గల్, మార్చి 7: భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందిద్దామని జిల్లా రవాణా శాఖ అధికారి కొండల్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వర్గల్ మండలం చందాపూర్ గ్రామం వద్ద స్క్రాప్‌కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద స్క్రాప్ పాయింట్ ప్రారంభించడం జరిగిందన్నారు. 15 సంవత్సరాలకు పైబడిన వాహనాలను నడపరాదని, ఆవాహనాలను వెంటనే స్క్రాప్ కేంద్రంలోఅప్పగించి తగిన నగదు పొందాలన్నారు. కార్యక్రమంలో అంబర్‌ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు గిరిశ్‌కుమార్, హరిగోవిందర్‌రెడ్డి, జిల్లా మోటర్‌వెహికల్ అధికారి క్రిస్టోఫర్, నాయకుడు హోలియ దాసరి శ్రీరామ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

మద్దూరు(ధూళిమిట్ట): లద్నూర్‌లో...

కొండపాక: కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో..

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 7: మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం పోకల రవీందర్, ఉపాధ్యాయులు ప్రతాప్, ఉపేందర్, విష్ణుమూర్తి, రాజమళ్లు, ఝాన్సీ పాల్గొన్నారు.

కొండపాక మండలంలో..

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 7 : కొండపాక మండలంలోని దమ్మక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,కుకునూరుపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎంఈవో సత్తయ్య, కొండపాక మండల నోడల్ అధికారి పెద్ది విఠల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలి

చిన్నకోడూరు, మార్చి 7: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, శ్రీలత, కవిత, లత, రజిత, నవ్య, లావణ్య, రేణుక, రాములు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ మనుచౌదరి
- హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష

హుస్నాబాద్: అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మనుచౌదరి


హుస్నాబాద్: అధికారులతో మాట్లాడుతున్న గరిమాఅగర్వాల్

హుస్నాబాద్, మార్చి 7: హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని ఐవోసీ భవనంలో ఆర్డీవో రామూర్తితో పాటు రెవెన్యూ అధికారులతో భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్, కోహెడ మండలాల్లో గౌరవెల్లి, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల కాలువల నిర్మాణం కోసం భూసేకరణ పూర్తి చేయాలన్నారు. భూసేకరణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. నేషనల్ హైవే పనులు ఆగినచోట భూసేకరణతో పాటు హుస్నాబాద్‌లో నిర్మించనున్న ప్రభుత్వ భవనాల నిర్మాణానికి భూసేకరణ ఎంతవరకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. భూసేకరణ సత్వరంగా పూర్తి చేసినట్లైతే అభివృద్ధి పనుల్లో పురోగతి ఉంటుందని, ఇందుకు అధికారులు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమీక్షలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి, కోహెడ, హుస్నాబాద్ మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: అదనపు కలెక్టర్

హుస్నాబాద్, మార్చి 7: ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ సూచించారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆమె సందర్శించారు. విద్యార్థులు హాస్టల్ భవనంతో పాటు కిచెన్, నిత్యావసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనంతో పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భోజనానికి ఉపయోగించే నిత్యావసర సరుకులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని, తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నందున వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పట్టణంలో ప్రధాన కూడళ్ల పరిశీలన

హుస్నాబాద్ పట్టణంలో పలు కూడళ్లను సుందరీకరణ చేయాలనే ప్రతిపాదనలు సిద్ధమైనందున పలు కూడళ్లను ఆమె పరిశీలించారు. పట్టణంలోని రామవరం రోడ్డులో పాత తహసీల్ కార్యాలయం ఎదుట గల కూడలి, ఆరెపల్లి చౌరస్తా, కొత్తచెరువు వైజంక్షన్లను సందర్శించి ఆయా ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. కూడళ్ల ఆధునీకరణ పనులకు పట్టణ ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, మైనార్టీ గురుకులం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

న్యాయమూర్తి సాయిరమాదేవికి జ్ఞాపిక అందజేస్తున్న న్యాయవాదులు

సిద్దిపేట టౌన్, మార్చి 7: న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి సూచించారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులతో శుక్రవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం మహిళా న్యాయవాదులను సత్కరించారు. కార్యక్రమంలో జడ్జిలు స్వాతిరెడ్డి, మిలింద్ కాంబ్లె, శ్రావణి యాదవ్, తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో..

సిద్దిపేట టౌన్, మార్చి 7: సిద్దిపేట కోర్టు అవరణలో శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై ట్రాఫిక్ పోలీసులు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా వాహనదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 7: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో నారదాసు రమేశ్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 'గాగిళ్లాపూర్ రాజకీయ చర్చవేదిక' అనే వాట్సాప్ గ్రూపు ద్వారా గ్రామస్తుల నుంచి సేకరించిన రూ.50వేలతో పాటు క్వింటాల్ 50కిలోల బియ్యాన్ని శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, నాయకులు కనకచంద్రం, శ్రీశైలం, సుధర్మ, బాలరాజు, శ్రీనివాస్, బాలమల్లు, భాస్కర్, బాలకృష్ణ, భాను పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు నాగపురి విద్యార్థి

విద్యార్థి తుమ్మ బాలును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చేర్యాల, మార్చి 7: ఈనెల 29వ తేదీ నుంచి బీహారు రాష్ట్రంలో జరిగే 39వ జూనియర్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని నాగపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి చదువుతున్న తుమ్మ బాలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె ఐలయ్య తెలిపారు. జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి తుమ్మ బాలును శుక్రవారం పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

హుస్నాబాద్‌లో పాల్గొన్న మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

భూంపల్లిలో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న సూచించారు. ధర్మవీరయోగ శిక్షణశిబిరంలో భాగంగా శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత మహిళా దినోత్సవం పేరిట మహిళలకు పలు పోటీలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పలువురు మహిళలకు బహుమతులు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో శిక్షకురాలు, మున్సిపల్ మాజీవైస్‌చైర్ పర్సన్ అయిలేని అనిత, మాజీ కౌన్సిలర్లు బోజు రమాదేవి, వాల సుప్రజ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం...

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 7: అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలం

కొమురవెల్లి, మార్చి 7: స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలమని జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవానికి ఎంఈవో రమేశ్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాళ్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పాఠశాలలో వంట చేసే మహిళలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో రిటైర్డ్ జవాన్ ఆత్మహత్య

శ్రీకాంత్‌రెడ్డి మృతదేహంపై జాతీయ పతాకం కప్పి గౌరవిస్తున్న మాజీ సైనికులు

చిన్నకోడూర్, మార్చి 7: ఆర్థిక ఇబ్బందులతో మండలంలోని రామంచలో రిటైర్డ్ జవాన్ ఆత్మహత్య చేసుకున్నాడు. చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రిటైర్డ్ జవాన్ ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి (40) శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు.ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదన్నారు. అతడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి మృతదేహానికి మాజీ సైనికులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, ట్రెజరీ జోజి, జనరల్ సెక్రటరీ నీల చంద్రం పాల్గొన్నారు.

ఎఫ్‌పీవోలను బలోపేతం చేయాలి

- కలెక్టర్ మనుచౌదరి

మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

అక్కన్నపేట, మార్చి 7: జిల్లాలో ఎఫ్‌పీవో(ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)ను బలోపేతం చేయడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సీఈవో, డైరెక్టర్లు, ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్‌పీవోల వ్యాపార లావాదేవీలు, బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలు, ఇతరత్రా అంశాలపై చర్చించారు. ఇందుకోసం సహాయ, సహకారాలు అందిస్తున్న కృషి కల్ప ఫౌండేషన్ సిబ్బందితో మాట్లాడారు. నిర్ణీత వ్యవధిలో మార్కెట్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో సమకూర్చుకొని సొంతంగా వ్యాపార లావాదేవీలు చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో జయరామ్, ఏవో తస్లీమాపాల్గొన్నారు.

అంతకపేట ప్రభుత్వ పాఠశాల సందర్శన

మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. పదోతరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సందేహాలు, గణిత సమస్యలను బోర్డుపై రాస్తూ కలెక్టర్ నివృత్తి చేశారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

మాట్లాడుతున్న చేర్యాల సీఐ శ్రీను

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 7: ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేర్యాల సీఐ శ్రీను హెచ్చరించారు. శుక్రవారం ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో పోలీసుల కళాకారుల ఆధ్వర్యంలో సామాజిక రుగ్మతలపై కళాజాత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాలపల్లివాగు నుంచి ఇసుకను తరలించకుండా ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, మాజీ సర్పంచ్ వరలక్ష్మీసాగర్, పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యామ్‌సుందర్, ప్రసాద్, కనకయ్య పాల్గొన్నారు.

ధూళిమిట్ట ఎస్సీ హాస్టల్‌ను తెరిపించాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 7: ధూళిమిట్టలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను వెంటనే తెరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధూళిమిట్టలో మూతపడిన హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న ఎస్సీ హాస్టల్ మూతపడడంతో నిరుపేదలైన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హాస్టల్‌ను తెరిపించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భరత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వంశీ, నాయకులు ప్రసాద్, అరవింద్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

హుస్నాబాద్, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను హుస్నాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సదాశివరెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, మహిళా ఉద్యోగులతో పాటు మహిళా ఏజెంట్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజేశ్‌కుమార్, వెంకట్రాజం, అశోక్‌కుమార్, కిషన్, అవంతి, కరుణాకర్, అన్వేశ్‌కుమార్, నాగరాజు, శంకర్, కుమార్ పాల్గొన్నారు.

నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

సిద్దిపేట టౌన్, మార్చి 7: కేంద్ర తీసుకువస్తున్న నూతన విద్యావిధానికి వ్యతిరేకంగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఉద్యమిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రవి అన్నారు. ఈ నెల 27న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన గోడ, కరపత్రాలను శుక్రవారం సిద్దిపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు సతీశ్, ఉపేందర్, అభిలాష్, సంజ్, కృపాకర్ పాల్గొన్నారు.

కొమురవెల్లి ఆలయంలో హుండీల లెక్కింపు

చేర్యాల, మార్చి 7: కొమురవెల్లి మల్లికార్జున స్వామి హుండీలను శుక్రవారం ఆలయంలో లెక్కించారు. 15 రోజుల్లో స్వామివారి హుండీల ద్వారా రూ.69,11,633 నగదు వచ్చింది. మహామండపంలో ఆలయ ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు పర్యవేక్షణలో కొమురవెల్లి ఎస్సై రాజు బందోబస్తు మధ్య ఆలయంలోని 24 హుండీలను ఆలయ అర్చకులు, ఉద్యోగులు, తాత్కాలిక సిబ్బంది, శివరామ కృష్ణ సేవా సమితి సభ్యులు లెక్కించారు. రూ. 69,11,633 నగదు, 46గ్రాముల మిశ్రమ బంగారం, 5కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండి, 15క్వింటాళ్ల బియ్యం, 14నోట్లు ఇతర దేశాల కరెన్సీ లభించింది. ఆలయ ఏఈవో శ్రీనివాస్,ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, పాలక మండలి సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

పనులు పూర్తిచేయాలి

హుస్నాబాద్‌రూరల్, మార్చి 7: పొట్లపల్లిలోని స్వయంభూ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గరిమా